మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 2.8.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 58 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




కొత్త పార్లమెంట్ భవనంలో లీకేజీ

ఏడాది కాకుండానే కారుతున్న రూఫ్

కురుస్తున్న చోట బకెట్లు పెట్టిన దృశ్యాలు వైరల్

› 7

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

# అవమానంపై ఆగ్రహజ్వాల

## ఆడబిడ్డలకు అండగా ఎలుగెత్తిన తెలంగాణ.. అసెంబ్లీలోనూ, బయటా నిరసనలు

**రాష్ట్రవ్యాప్తంగా సీఎం రేవంత్ దిష్టిబొమ్మల దహనం.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఆందోళనతో అట్టుడికిన అసెంబ్లీ**

**మహిళా ఎమ్మెల్యేలకు మళ్లీ అవమానం.. నాలుగున్నర గంటలు నిలబడినా మాట్లాడేందుకు దక్కని అవకాశం**

**క్షమాపణ చెప్పాలంటూ సీఎం చాంబర్ ముందు బైఠాయింపు.. కేటీఆర్ సహా బీఆర్ఎస్ శాసనసభ్యుల అరెస్ట్**



మహిళా ఎమ్మెల్యేలపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ సిద్దిపేటలో సీఎం రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్‌ను అసెంబ్లీ నుంచి బయటకు ఎత్తివేస్తున్న భద్రతా సిబ్బంది

- మహిళా శాసనసభ్యుల మీద సీఎం అనుచితవ్యాఖ్యలపై దద్దరిల్లిన అసెంబ్లీ
- ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ సభ్యులు
- రేవంత్, భట్టి క్షమాపణకు డిమాండ్
- స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి నినాదాలు
- బీఆర్ఎస్ నిరసనపై మార్షల్స్ ప్రయోగం
- కీలకమైన తరుణంలో గాడి తప్పిన సభ
- సీఎం, డిప్యూటీ సీఎం వ్యాఖ్యలతో ముఖ్య బిల్లులపై పక్కదారి పట్టిన చర్చ

చైర్‌లో స్పీకర్.. సభా నాయకుడిగా సీఎం రేవంత్‌రెడ్డి.. పక్కనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. 9 మంది ఇతర మంత్రులు.. ఇద్దరు విప్‌లు.. మొత్తంగా 52 మంది సభ్యులు.. 'నాది ఆదివాసీ రక్తం. మహిళలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోను' అని చెప్పిన మంత్రి సీతక్క అక్కడే ఉన్నారు. 'మహిళలంటే ఆదిపరాశక్తులు' అన్న మంత్రి కొండా సురేఖ కూడా ఆ పక్కనే ఉన్నారు. కానీ, సీఎం వ్యాఖ్యలపై సభలో క్లారిఫికేషన్ ఇచ్చుకొనేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సబితాఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోవ లక్ష్మి నాలుగున్నర గంటలు నిల్చొనే ఉన్నా.. ఏ ఒక్కరూ వారిని కూర్చోవాలని చెప్పలేదు. ఇదీ.. గురువారం తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా మహిళా ఎమ్మెల్యేలకు జరిగిన మరో అవమానం. పైగా, వారి నిరసన బయటి ప్రపంచానికి కనిపించకుండా, కెమెరా వారివైపు తిప్పనీయకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవడం గమనార్హం. › 2



తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న సబితాఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి

## కాంగ్రెస్‌ది రాక్షసానందం

### అసెంబ్లీలో అమానవీయ ఘటన చరిత్రలో మరకగా మిగిలిపోతది

- ఇందిరమ్మ పాలనంటే మహిళల్ని అవమానించుడా?
- ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే వేధింపులు.. నిలదీస్తే నిందలా?
- ఈ ముఖ్యమంత్రికి ఎందుకంత భయం? అభద్రత?
- 4 గంటలు నిలబడినా మాట్లాడేందుకు మైక్ ఇవ్వరా?
- చట్టసభల్లోనూ మహిళలపై వివక్షను చూపుతారా?
- చీమలు పెట్టిన పుట్టల్లో దూరింది నువ్వు కాదా.. రేవంత్!
- అదృష్టంకొద్దీ ముఖ్యమంత్రి పదవి దక్కగానే మహిళలపై కుసంస్కారంగా మాట్లాడతారా?
- ప్రభుత్వం తీరుపై మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కోవ లక్ష్మి మండిపాటు
- రేవంత్, భట్టి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ › 2

"నాడు నేను ఒక్కదాన్ని పార్టీ నుంచి వెళ్లిపోయినందుకు నీ ప్రతిపక్ష హోదా పోయిందా? ఆ రోజు ఇంటికి వచ్చినప్పుడు నీ వల్లే నా ప్రతిపక్ష హోదా పోయిందని ఎందుకు చెప్పలేదు? ఐదేండ్లలో ఎప్పుడూ లేనిది ఇప్పుడే ఎందుకొచ్చింది? అంటే.. 'నువ్వు రేవంత్‌రెడ్డిని పార్టీలోకి తీసుకొచ్చినందువల్ల నాకు సీఎం పదవి రాకుండా పోయింది' అనే ఫ్రస్ట్రేషన్ భట్టిలో కనిపిస్తున్నట్టు అర్థమవుతున్నది.


-సబితాఇంద్రారెడ్డి



## ఇజ్రాయెల్‌పై యుద్ధమే

ప్రత్యక్ష దాడికి ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ ఆదేశం

పశ్చిమాసియాలో మరింత తీవ్రమవుతున్న ఉద్రిక్తతలు › 7



## 'సీతారామ' మరో విజయం

పూసుగూడెం పంపుహౌస్ ట్రయల్ రన్ సక్సెస్

సాకారమవుతున్న ఉద్యమసారథి కేసీఆర్ కల › 8

## మరో రైతు ఆత్మహత్య



దిగుబడి రాక.. అప్పులు తీరక..

జనగామ జిల్లాలో విషాదం › 8

## అప్పుల బాధతో నేతన్న బలవన్మరణం



› 8


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb FRESH CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

12 Eggs Retail Rate ₹ 58

| | |
|---|---|
| Ex Farm Live Bird kg 87 | Dressed with Skin kg 158 |
| Retail Live Bird kg 109 | Skin Less kg 180 |

Conditions Apply

Issued in the interest of consumers


# నిద్రిస్తున్న వృద్ధురాలిని పీక్కుతిన్న కుక్కలు



**చెల్లాచెదురుగా పడిన శరీర భాగాలు**

**సిరిసిల్ల జిల్లా బట్టువానితాళ్లలో దారుణం**

**గద్వాలలో ఇద్దరు చిన్నారులపై కుక్కల దాడి**

**ఆసిఫాబాద్ జిల్లాలో 30 మందికి గాయాలు**



రాజ్యలక్ష్మి (ఫైల్)

ముస్తాబాద్/గద్వాల అర్బన్/కాగజ్‌నగర్, ఆగస్టు 1: గ్రామాలు, పట్టణాల్లో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. గుంపులు గుంపులుగా వీధుల్లో సంచరిస్తూ ప్రజలపై పంజా విసురుతూ ప్రాణాలు తీస్తున్నాయి. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలపై ఎక్కువగా దాడులు చేసి తీవ్రంగా గాయపరుస్తున్నాయి. బుధవారం రాత్రి సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం సేవాలాల్‌తండా (బట్టువానితాళ్లు)లో నిద్రిస్తున్న వృద్ధురాలిపై కుక్కలు దాడి చేసి ప్రాణం తీశాయి. గ్రామంలో పిట్ల రాజ్యలక్ష్మి (81) ఒంటరిగా నివసిస్తున్నది. రాత్రి భోజనం చేసిన తర్వాత తన పూరిపాకలో మంచంపై పడుకుంది. అర్ధరాత్రి కుక్కలు వృద్ధురాలి ఇంట్లోకి ప్రవేశించి రాజ్యలక్ష్మిపై గుంపుగా దాడి చేశాయి. కుక్కల దాడిలో లక్ష్మి శరీర భాగాలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. కుటుంబ సభ్యులు గురువారం ఉదయం చూడగా.. లక్ష్మి మృతదేహం రక్తపు మడుగులో గుర్తుపట్టని విధంగా పడి ఉంది. దీంతో వారంతా కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ ఘటనతో గ్రామస్థులు వణికిపోతున్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ఇద్దరు చిన్నారులపై వీధి కుక్కలు దాడి చేసి గాయపర్చాయి. జిల్లా కేంద్రంలోని 3వ వార్డు పరిధిలోని హమాలీ కాలనీలో రెండున్నరేండ్ల అశ్వీత, ఏడాదిలోపు చిన్నారి రిషి ఆడుకుంటుండగా కుక్కలు దాడి › 8వ పేజీలో



జోగులాంబ గద్వాల జిల్లాలో వీధి కుక్కల దాడిలో గాయపడిన చిన్నారి





# 'హెచ్-1బీ' వీసా స్కామ్!

- పరిమితంగా ఉన్న వీసాల కోసం లాటరీ రిగ్గింగ్
- ఒకే అభ్యర్థి పేరిట పదుల సంఖ్యలో దరఖాస్తులు
- అక్రమార్కుల వల్ల అవకాశం కోల్పోతున్న అర్హులు
- నిందితుల్లో కాంగ్రెస్ నేత కంది శ్రీనివాస్‌రెడ్డి
- అమెరికా పత్రిక 'బ్లూమ్‌బర్గ్' సంచలన కథనం

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, ఆగస్టు 1 (నమస్తే తెలంగాణ): అమెరికాలో ఉద్యోగం చేయాలన్నది అనేకమంది భారతీయుల కల. హెచ్-1బీ వీసాను ఎలాగైనా సంపాదించి అగ్రరాజ్యం వెళ్లాలని బలంగా కోరుకొనే వారు ఏటా లక్షల్లో ఉంటారు. అయితే, పరిమితంగా ఉండే ఈ వీసాలు లభించేది కొందరికి మాత్రమే. వీసా లభించని వారు తమ అదృష్టం ఇంతేనని సరిపెట్టుకొనే సందర్భాలూ అనేకం. అయితే, తమకు నచ్చినవారికి హెచ్-1బీ వీసాలు వచ్చేలా కొందరు అక్రమార్కులు లాటరీ రిగ్గింగ్‌కు పాల్పడుతున్నట్టు అమెరికాకు చెందిన అంతర్జాతీయ మీడియా సంస్థ 'బ్లూమ్‌బర్గ్' ఓ సంచలన కథనంలో వెల్లడించింది. ఆదిలాబాద్‌కు చెందిన కాంగ్రెస్ నేత కంది శ్రీనివాస్ రెడ్డి ఈ స్కామ్ నిందితుల్లో ఒకరని వివరాలతో సహా బయటపెట్టింది. దీంతో ప్రస్తుతం ఈ విషయం పెద్ద ఎత్తున చర్చనీయాంశమవుతున్నది. అమెరికా కంపెనీల్లో నైపుణ్యం కలిగిన విదేశీ ఉద్యోగులను నియమించుకునేందుకు హెచ్-1బీ వీసా వీలు › 7వ పేజీలో

# ఎల్ఆర్ఎస్‌పై మాట తప్పిన కాంగ్రెస్

**ప్రతిపక్షంలో ఉండగా ఉచితంగా చేస్తామని ప్రగల్భాలు**

- అధికారంలోకి రాగానే ప్రజలపై ఫీజుల భారం
- హెచ్ఎండీఏ పరిధిలో రూ.1,000కోట్లు, జీహెచ్ఎంసీలో రూ.450 కోట్లు ఖజానాలోకి
- 3 నెలల్లో ముగించేలా మార్గదర్శకాలు విడుదల

హైదరాబాద్ సిటీబ్యూరో, ఆగస్టు 1 (నమస్తే తెలంగాణ): భూ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్)పై కాంగ్రెస్ మాట తప్పింది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేస్తామని, ప్రజల నుంచి ఎలాంటి రుసుం వసూలు చేయబోమని చెప్పి అధికారంలోకి రాగానే ప్లేట్ ఫిరాయించింది. పేద, మధ్య తరగతి కుటుంబాలపై



రూ.లక్షల భారం మోపుతున్నది. ఖజానాను నింపుకోవడమే లక్ష్యంగా ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణకు ముందడుగు వేసింది. ఈ నేపథ్యంలోనే హెచ్ఎండీఏకు రూ.1,000 కోట్లు , జీహెచ్ఎంసీకి రూ.450 కోట్ల మేర ఖజానా నింపుకోవడానికి మార్గం సుగమం చేశారు. రాబోయే మూడు నెలల్లోగా క్రమబద్ధీకరణను పూర్తి చేసేందుకు మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ వారం నుంచే దరఖాస్తులను పరిశీలించనున్నారు. ప్లాట్లను మూడు దశల్లో, లేఅవుట్లను నాలుగు దశల్లో క్రమబద్ధీకరించాలని నిర్ణయించారు. ఈ మేరకు పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్ ఉత్తర్వులు జారీ › 8వ పేజీలో

# నేడు అసెంబ్లీకి జాబ్ క్యాలెండర్

**కొత్త రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులపై సబ్ కమిటీ**

**ధరణి నివేదికపై నేడు అసెంబ్లీలో చర్చ**

**వయనాడ్‌కు సాయం.. క్యాబినెట్ ఆమోదం**

హైదరాబాద్, ఆగస్టు 1 (నమస్తే తెలంగాణ): ఉద్యోగ నియామకాల కోసం రూపొందించిన జాబ్ క్యాలెండర్‌కు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. శుక్రవారం అసెంబ్లీలో ఈ వివరాలను ప్రకటించనున్నది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం అసెంబ్లీలో రాష్ట్ర మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తీసుకున్న నిర్ణయాలను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాకు వివరించారు. జాబ్ క్యాలెండర్‌పై అసెంబ్లీలో చర్చించి చట్టబద్ధత కల్పిస్తామన్నారు. ప్రతిపక్ష నేతలు సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. ఇప్పటికే › 3వ పేజీలో

# పింఛన్ నెల లేటైతే బ్రహ్మాండం బద్ధలైతదా?

**అరగంట కరెంటుపోతే కొంపలు మునుగుతయా?**

**అసెంబ్లీలో కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం వ్యాఖ్యలు**



కరెంటు పోయిందని, పింఛన్ రాలేదని నిరసన దేనికి? అర్ధగంట కరెంటు పోతే ఏమైతది? ప్రళయమా.. బ్రహ్మాండం బద్ధలవుతుందా? పింఛన్లు 15రోజులు, నెల రోజులు ఆలస్యమైతే కొంపలు మునిగిపోతయా ? సభలో మహిళా ఎమ్మెల్యేలకు జరిగిన విషయం చిన్న అంశం. దానిని దిగమింగుకొని ఒక మెట్టు దిగిరావాలి. బీఆర్ఎస్ వాళ్లు చర్చలో పాల్గొనాలి.

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

# ఫోర్త్ సిటీగా 'బేగరికంచ'



- న్యూయార్క్‌ను తలదన్నేలా నిర్మిస్తాం
- 3 నెలల్లో రీజినల్ రింగ్‌రోడ్డు పనులు
- బేగరికంచ వరకు మెట్రోను విస్తరిస్తాం
- ఫార్మాసిటీ కోసం భూములు కోల్పోతున్న రైతులు అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం
- మీర్‌ఖాన్‌పేట్‌లో స్కిల్ యూనివర్సిటీ శంకుస్థాపన కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి
- అసెంబ్లీ ముందుకు 'స్కిల్' వర్సిటీ బిల్లు
- ప్రవేశపెట్టిన ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు
- కొద్దిపాటి మార్పులతో సభ ఆమోదం
- ఇందులోనూ ఫీజురీయింబర్స్‌మెంట్ వర్తించనివారికి ఫీజు తగ్గించే చాన్స్: భట్టి
- జిల్లాలకూ శాఖలు విస్తరిస్తాం: దుద్దిళ్ల

రంగారెడ్డి/హైదరాబాద్, ఆగస్టు 1(నమస్తే తెలంగాణ): న్యూయార్క్‌ను మించి అధునాతన హంగులతో 'బేగరికంచ'ను ఫోర్త్ సిటీగా ప్రభుత్వం అభివృద్ధి చేయబోతున్నదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లు ఉండగా మరో కొత్త నగరాన్ని నిర్మించబోతున్నట్టు తెలిపారు. బంజారాహిల్స్ మాదిరిగా ఈ ప్రాంత ప్రజలు గొప్పగా చెప్పుకునేలా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట్‌లో 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ'కి ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మరో ఇద్దరు మంత్రులతో కలిసి రేవంత్‌రెడ్డి భూమిపూజ చేశారు. దీంతోపాటు అక్కడే ఏర్పాటు చేయనున్న అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ › 3వ పేజీలో